# అభివృద్ధి చేశా..అందుకే మీ ముందుకు వచ్చా

**• బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ**

మియాపూర్, నవంబర్ 17 : నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా తాను పదేండ్లుగా పని చేస్తున్నానని విప్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్‌ల తోడ్పాటుతో రూ. 9 వేల కోట్లతో విస్తృతమైన అభివృద్ధి పనులు మౌలిక వసతులను అన్ని ప్రాంతాలలో కల్పించాలని, అందుకే మూడోసారి ప్రజల ఆశీర్వాదం కోసం వారి ముందుకు వచ్చినట్లు తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీ వాసులతో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావుతో కలిసి విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలలో ఎనలేని విశ్వాసం ఆదరణ ఉన్నదని, వాటి కొనసాగింపు కోసం సీఎం కేసీఆర్ సర్కారుకే మరోమారు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


వివేకానందనగర్ కాలనీ వాసుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విప్ గాంధీ

**కాగితాలకే కాంగ్రెస్ బీజేపీల మ్యానిఫెస్టోలు పరిమితం..**

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు**

ప్రతి పక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మ్యానిఫెస్టోలు కేవలం కాగితాలు ప్రచార పుస్తకాలకే పరిమితం అవుతాయని ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోబోవని విప్, బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ రూపొందించిన మ్యానిఫెస్టో ప్రజల గుండెల్లో, ప్రతి గడపకు చేరాయన్నారు. కొండాపూర్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు 200 మందికి పైగా పార్టీ నేత ఆదిల్ పటేల్ ఆధ్వర్యంలో విప్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి గాంధీ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అస్లాం, సఫరాజ్, మసూద్, మన్నన్, యాసిన్, ఫిరోజ్, అక్బర్, సమీర్, యూసుఫ్, అమీర్, జమీర్, ఆయాజ్, లతీఫ్, సలీం, ఇమ్రాన్ తదితర నేతలున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్‌నగర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు విప్ గాంధీకి మద్దతుగా కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన షాబుద్దీన్ ఖురేషీ, ఖాజా ఖురేషీ, ఖాదర్ ఖరేషీ, సమీర్ ఖురేషీ ఉన్నారు.

– మియాపూర్, నవంబర్ 17



బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలు నేతలతో విప్ గాంధీ

## అభ్యర్థులు ప్రతి ఖర్చు నమోదు చేయాలి


ఆర్‌వో కార్యాలయంలో అభ్యర్థులతో సమావేశంలో వ్యయ పరిశీలకులు జనార్దన్

మియాపూర్, నవంబర్ 17 : అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచారం నిమిత్తం వ్యయాలను ఎన్నికల సంఘం సూచనల మేరకు చేపట్టాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యయ పరిశీలకులు , ఐఆర్ఎస్ అధికారి జనార్ధన్ పేర్కొన్నారు. ప్రచారం కోసం చేసే ప్రతి రూపాయి ఖర్చును నిర్ధరిత వ్యయ పుస్తకాలలో నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నియోజకవర్గ బరిలో అభ్యర్థుల సంఖ్య తేలిన నేపథ్యంలో వారి వ్యయాల నిర్వహణపై నియోజకవర్గ వ్యయ పరిశీలకులు జనార్ధన్ శుక్రవారం ఇక్కడి ఆర్‌వో కార్యాలయంలో అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ , స్వతంత్ర అభ్యర్థులు విధిగా ఎన్నికల సంఘానికి అందించిన వివరాలలో ఉన్న బ్యాంకు ఖాతా ద్వారానే ఎలాంటి వ్యయాన్నయినా చేపట్టాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఎన్నికల సంఘం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రచారానికి వినియోగించే వాహనాలు, ర్యాలీలు,పార్టీ జెండాలు, ఇతర ఏ తరహా పార్టీలు, సోషల్ మీడియాలో పోస్టు చేసే వీడియోలు , ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన పత్రికా ప్రకటనలు ఇలా ప్రతి ఒక్కటి అభ్యర్థి ఖర్చు కిందకే వస్తాయని, వాటిని విధిగా వ్యయాల పుస్తకాలలో నమోదు చేయాలని జనార్దన్ తెలిపారు. కొందరు స్వతంత్ర అభ్యర్థులు తమ పేరిట వాహనాల అనుమతులు తీసుకుని వేరే పార్టీలకు ఇస్తున్నట్లు తమ ఫిర్యాదులు అందాయని, వాటిపై పరిశీలన చేపడుతున్నామని, నిర్ధారణ అనంతరం తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థి ఒక రోజుకు గరిష్టంగా రూ. 10 వేలకు మించి నగదు లావాదేవీలను చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యయ పరిశీలకులు మాన్వి, విజయ్‌కుమార్‌లు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గానికి అదనంగా 818 ఈవీఎంలు

మియాపూర్, నవంబర్17 : శేరిలింగంపల్లి నియోజకవర్గానికి అదనంగా 818 ఓటింగ్ యంత్రాలు మంజూరయ్యాయి. ఈ మేరకు నియోజకవర్గ ఎన్నికల అధికారుల నేతృత్వంలో ఎన్నికల విభాగం అధికారులు సదరు ఈవీఎంలను ఇక్కడి గచ్చిబౌలి స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరిచారు . ఆయా రాజకీయ పక్షాలను సైతం డీఆర్‌సీసి పిలిపించిన అధికారులు వారి సమక్షంలో ఈవీఎంలకు కమీషనింగ్ ప్రక్రియను పూర్తి చేసి తిరిగి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్ర పరిచి అనంతరం వాటికి సీల్ వేశారు. ప్రధానంగా నియోజకవర్గంలో 7.30 లక్షల పై చిలుకు ఓటర్లుండటంతో పాటు బరిలో ఆయా రాజకీయ పక్షాలు సహా స్వతంత్ర అభ్యర్థులంతా 31 మంది నిర్ధరణ అయ్యారు . పోటీలోని అభ్యర్థుల సంఖ్య నోటా నేపథ్యంలో ఇప్పటికే ఉన్న 777 ఈవీఎంలకు అదనంగా మరో 818 ఈవీఎంలను జిల్లా ఎన్నికల అధికారుల నుంచి తెచ్చుకున్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తయి వచ్చిన అనంతరం మరోసారి స్ట్రాంగ్ రూమ్‌లను తెరివనున్నారు.


# యువత మద్దతు బీఆర్ఎస్ పార్టీకే...

**పార్టీలో చేరిన వివిధ పార్టీల నేతలు**

**అరెకపూడి గాంధీకి మద్దతుగా కార్పొరేటర్ల ప్రచారం**

కొండాపూర్, నవంబర్ 17 : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను నచ్చి యువత బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుతున్నారని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. బీజేపీ పార్టీకి చెందిన యువ నాయకులు, కార్యకర్తలు శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ (ఆర్టీఐ) వంశీ కృష్ణతో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువత బీఆర్ఎస్‌కు మద్దతునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మియాపూర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్


మాదాపూర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ హమీద్ పటేల్

**బీఆర్ఎస్‌తోనే బంగారు తెలంగాణ**

బీఆర్ఎస్ పాలనతోనే తెలంగాణ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా ఆయన డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

**అభివృద్ధి కోసం గాంధీనే గెలిపించుకుందాం..**

మియాపూర్: నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీనే అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ప్రతి పక్ష పార్టీలతో నియోజకవర్గం మరింత కుంటు పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి హిల్స్, నీలిమా గ్రీన్స్, రాధామాధవ్ అపార్టుమెంట్‌లలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, మహిళలో కలిసి కార్పొరేటర్ శ్రీకాంత్ శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గాంధీకి మద్దతుగా హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, పార్టీ రాష్ట్ర నేత కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, వివేకానందనగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ రంగారావు, డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు.

**మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యం..**

శేరిలింగంపల్లి: మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. లింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన మహిళలకు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు.


గచ్చిబౌలిలో ఇంటింటి ప్రచారంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా

**బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ గెలుపు ఖాయమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని టీఎన్జీఓస్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రచారంలో డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డితో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్


హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు


మహిళలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

## బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– కొండాపూర్, నవంబర్ 17



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రెడ్డి రఘునాథరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చందానగర్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పలువురు సీనియర్ నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

– కొండాపూర్, నవంబర్ 17